




ఆదివారం 15-2-2026 | పేజీలు : 10

## శివపార్వతుల కల్యాణ మహోత్సవమే

# మహాశివరాత్రి

**భక్తి వెనుక ఉన్న సత్యం..**

**దేవి ఉపాసకులు, సహస్రాదిక చండీయాగ నిర్వాహకులు, సోమయాజుల రవీంద్ర శర్మ**

వెల్దుర్తి ప్రజాజ్యోతి ఫిబ్రవరి 14

భారతదేశం అంతటా భక్తి, శ్రద్ధలతో జరుపుకునే పవిత్ర పండుగ మహాశివరాత్రి. శివతత్త్వాన్ని ఆరాధించే ఈ మహాశివ రాత్రి, ఆధ్యాత్మిక చైతన్యానికి ప్రతీకగా నిలుస్తుందని ప్రతి సంవత్సరం ఫాల్గుణ మాస కృష్ణ పక్ష చతుర్దశి నాడు ఈ పర్వదినాన్ని ఘనంగా నిర్వహిస్తారని దేవి ఉపాసకులు, సహస్రాదిక చండీయాగ నిర్వాహకులు, సోమయాజుల రవీంద్ర శర్మ తెలిపారు. ఇందులో భాగంగా ఆయన మాట్లాడుతూ..ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా శివాలయాలు భక్తులతో కిటకిటలాడుతూ, ఓం నమఃశివాయ నామస్మరణతో మార్మోగుతాయి.

**ఉపవాసం**
**జాగరణ ప్రత్యేకత**

మహాశివరాత్రి రోజున భక్తులు నిరాహారంగా లేదా ఫలాహారంతో ఉపవాసం ఉంటారు. రాత్రంతా నిద్రలేకుండా శివనామ స్మరణ చేస్తారు. పాలు, తేనె, పెరుగు, గంగాజలం, బెల్లం, బిల్వదళాలతో శివలింగానికి అభిషేకం చేయడం ప్రత్యేకత. ఓం నమఃశివాయ జపంతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంటుంది. పండితుల అభిప్రాయం ప్రకారం ఈ రాత్రి జాగరణ చేయడం వల్ల మనస్సు ప్రశాంతమవుతుంది, పాపాలు నశిస్తాయి, శుభఫలితాలు లభిస్తాయి.

**ఓం నమఃశివాయ.**

**శివతత్త్వానికి ప్రతీక -- మహాశివరాత్రి**

పురాణాల ప్రకారం ఈ రాత్రే పరమేశ్వరుడు లింగరూపంలో అవతరించాడని, అలాగే లార్డ్ శివ మరియు పార్వతి దేవి వివాహం జరిగిన పవిత్ర దినమని విశ్వాసం. అందుకే ఈ రోజు శివపార్వతుల కల్యాణాన్ని అనుస్మరిస్తూ పూజలు నిర్వహిస్తారు. భక్తులు ఉపవాసం, జాగరణ, అభిషేకాలతో శివుని ఆరాధిస్తారు.

**శివాలయాల్లో విశేష ఏర్పాట్లు**

ప్రముఖ శైవక్షేత్రాలు భక్తులతో నిండిపోతాయి. ముఖ్యంగా శివాలయా దేవాలయాల్లో ప్రత్యేక రుద్రాభిషేకాలు, లింగార్చనలు, రాత్రి జాగరణ భజనలు ఘనంగా నిర్వహించబడుతున్నాయి.

**పురాణ గాథలు -- ఆధ్యాత్మిక సందేశం**

శివపురాణం ప్రకారం ఈ రాత్రి లింగోద్భవం జరిగింది. అలాగే ఒక వేటగాడు తెలియకుండానే శివలింగంపై బిల్వదళాలు వేసి పూజించిన కథ మహాశివరాత్రి ప్రాముఖ్యతను తెలియజేస్తుంది. శివుడు భక్తుడి నిజమైన భక్తిని మాత్రమే కోరుకుంటాడని ఈ కథల సందేశం.

**సమాజానికి సందేశం**

మహాశివరాత్రి కేవలం పండుగ మాత్రమే కాదు, ఆత్మపరిశీలనకు, శాంతి సాధనకు మార్గం. శివతత్త్వం అంటే వినయం, సహనం, సమానత్వం. సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొనాలని భక్తులు ప్రార్థిస్తున్నారు. భక్తి, విశ్వాసం, ఆధ్యాత్మిక చైతన్యంతో నిండిన మహాశివరాత్రి ప్రతి మనిషి జీవితంలో కొత్త ఆశలు నింపుతుంది. శివనామ స్మరణతో మనస్సును పవిత్రం చేసుకొని, శుభఫలితాలను అందరికీ ప్రసాదించాలని భక్తులు కోరుకుంటున్నారు.







# ఏడుపాయల జాతరకు భారీ పోలీసు బందోబస్తు

- 9 వందల మందితో గట్టి నిఘా
- ఏడుపాయల జాతరలో సీసీ టీవీ నిఘా, కంట్రోల్ రూమ్ ఏర్పాటు
- క్యూలైన్లు, పార్కింగ్ నిబంధనలు పాటించాలి.
- రాత్రంతా ఫుట్ పెట్రోలింగ్, మఫ్టీ పోలీసుల నిఘా
- భక్తులు పోలీసుల సూచనలు పాటించాలి

జిల్లా ఎస్పీ. డి. వి. శ్రీనివాస రావు

4లో



## ప్రజలకు అందుబాటులో ఉంటా ప్రజాసేవ చేయడమే లక్ష్యం సర్పంచ్ పుట్లగళ్ల యోహాన్

–కొల్చారం, ఫిబ్రవరి 14, (ప్రజాజ్యోతి) ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజాసేవ చేయడమే తన లక్ష్యమని సర్పంచ్ పుట్లగళ్ల యోహాన్ స్పష్టం చేశారు. శనివారం వరిగుంతం గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ పుట్లగళ్ల యోహాన్ అధ్యక్షతన తొలి గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ తాగునీటి సమస్య తలెత్త కుండా తగు జాగ్రత్త లు తీసుకుంటానన్నారు. పారిశుధ్ద్య కార్మికులతో మురికి కాలువలు తీయించడం విద్యుత్ స్తంభాలు వీధిలైట్లు తదితర అంశాలపై సభలో చర్చించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ,అంగన్వాడీ టీచర్లు, ఆశ వర్కర్, ఫీల్డ్ అసిస్టెంట్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ప్రజలకు సరసమైన ధరలకు అందించి కేఫ్ బిసన్ హోటల్ అభివృద్ధి చెందాలి గుల్జపు మచ్చేందర్

నారాయణఖేడ్ పిబ్రవరి 14 (ప్రజా జ్యోతి) సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండలంలోని సంజీవన్రావుపేట గ్రామానికి చెందిన నాగారం శ్రీనివాస్ పంతులు కుమారుడు బన్నీ మరియు తుమ్మూర్ దామోదర్ రెడ్డి నారాయణఖేడ్ పట్టణంలోని హైదరాబాద్ రోడ్డుపై నూతనంగా ఏర్పాటు చేసిన కేఫ్ బిసన్ హోటల్ ను జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ గుల్జపు మచ్చేందర్ ముఖ్య అతిథులుగా పాల్గొని కేప్ బీసన్ హోటల్ ను రిబ్బెన కట్ చేసి ప్రారంభోత్సవశీ చేశారు. అనంతరం అయన మాట్లాడుతూ.....ప్రజలకు సరసమైన ధరలకు ఐటమ్ ను అందించి కేఫ్ బిసన్ హోటల్ అభివృద్ధి చెందాలి గుల్జపు మచ్చేందర్ తెలిపారు. అనంతరం యజమానులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వ్యాపారంలో విజయాలు సాధించాలని ఆశీర్వదించారు. స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా ఈ హోటల్ అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మార్డి బి ఆర్ ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు కర్ణం రాజు,బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ఉప్పరి బాల్రాజ్ సాగర్,ప్రహ్లాద్,శ్రీకాంత్, సుధాకర్,వాసు రాథోడ్ తదితరులు పాల్గొని తమ శుభాకాంక్షలు తెలియజేశారు. స్థానిక ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# వైభవంగా ఆలయ వార్షికోత్సవం



## నేత్రపర్వంగా సీతారామ కళ్యాణం భారీగా హాజరైన భక్తులు ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం

కౌడిపల్లి ప్రజా జ్యోతి ఫిబ్రవరి14 మండల పరిధిలోని రాజీపేట గ్రామంలో శనివారం శ్రీ ఆంజనేయస్వామి మూడవ వార్షికోత్సవం అంగరంగ వైభవంగా నేత్రపర్వంగా సాగింది పురోహితులు బాపూరావు శర్మ ఆధ్వర్యంలో మనోజ్, రామకృష్ణ శ్రీ సీతారాముల కళ్యాణం, ఆంజనేయస్వామి దేవతామూర్తుల పంచామృతాభిషేకం, చందనలంకరణ తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆలయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఆలయంలో సీతారామ కళ్యాణం అత్యంత భక్తిశ్రద్ధలతో నేత్రపర్వంగా నిర్వహించార కళ్యాణంలో గ్రామ సర్పంచ్ బాంచ దుర్గమ్మ నాగభూషణం, నాయకులు ఇందిరా అశోక్



గౌడ్ కళ్యాణంలో పాల్గొన్నారు గ్రామానికి చెందిన నాగభూషణం పటేల్ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు .వార్షికోత్సవం పురస్కరించుకొని పరిసర గ్రామాల ప్రజలు భారీగా హాజరయ్యారు.

ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ప్రవీణ్ , ఊరట్ల శివ, గణేష్ గౌడ్, గంగారాం గౌడ్ , మల్లేశం యాదవ్ యాదగౌడ్, మోహన్ గౌడ్, సత్యనారాయణ, మాన గౌడ్ గ్రామ పెద్దలు, వార్డు సభ్యులు యువకులు, మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు

# బిజెపి పెరిగిన ఓట్లు తరిగిన సీట్లు

## అంతర్ మదనం లో నాయకులు,,, 12 వార్డుల్లో 8 చోట్ల రెండవ స్థానంలో బిజెపి ఐదు స్థానాల్లో అంచనా గెలిచిందిఒకే స్థానం కేంద్రమంత్రి,,,ఎంపీ ఎన్నికల సభతో లభించింది యధాతధ ము

,,, రామాయంపేట ప్రజా జ్యోతి ఫిబ్రవరి 14,,,, రామాయంపేట మున్సిపాలిటీ ఎన్నికల్లో హల్చల్ ప్రచారం కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మెదక్ ఎంపీ నందన్ రావు పెద్ద ఎత్తున ప్రచారం సభను ఏర్పాటు చేసి ప్రజల్లో బిజెపి వాదాన్ని ఓట్లు వేయడానికి కారణాలను కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రచారం చేశారు స్థానికంగా నాయకులు ఎంతో హుషారుగా ప్రచారం కూడా నిర్వహించారు. 12 వార్డుల్లో అభ్యర్థులను నిలబెట్టి ప్రత్యర్థులకు గట్టి పోటీ ఇచ్చారు కానీ అది చివరి ఓటు బ్యాంక్ వరకు వెళ్లి పరిస్థితి లేకపోవడం విచారకరం ప్రణాళికలు బూత్ కమిటీలు ఉన్నా కానీ బిజెపికి ఓటుగా మార్చే అనుభవం కొరవడిందని ఎన్నికల్లో బిజెపి రెండో స్థానంలో 8 స్థానాల్లో నిలబడడం మామూలు విషయం కాదు కానీ ఓటర్ మహాశయులను తమకు ఓటుగా మలుచుకోవడంలో పూర్తిగా చివరి నిమిషంలో విఫలం కావడం శోచనీయమైన విషయం సభలు సమావేశాలతో ఓట్లు రాలే కాలం పరిస్థితి ఇప్పుడు లేదని ఓటరును మభ్యపెట్టొ మాయ చేసావ్ డబ్బుకు మార్చుకోవడమే కావాలన్నది. నిజం. బిజెపి పార్టీ కొన్నిచోట్ల బలంగానే బలమైన అభ్యర్థులను ఎదుర్కొని భయం పుట్టించిన మాట వాస్తవం బి ఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీల ప్రణాళికలతో గెలిచే స్థానాలు రెండు కూడా ఓడిపోయింది



కొన్ని చోట్ల తక్కువ మెజార్టీతో ఓడిపోయిన బిజెపి నాయకులకు కార్యకర్తలకు చివరి వరకు ఓటును తమ వరకు తెచ్చుకునే అనుభవం కొరవడిందని తెలుస్తున్నది. 8వ వార్డులో సీనియర్ నాయకుడు జంగంపల్లి శంకర్ గౌడ్ గతంలో కూడా ఒంటరిగానే పోరాటం చేయడం అధికారంలో ఉన్న బి ఆర్ఎస్ నాయకులు పార్టీ అధికార బలగం కూడా అతని ఓటమికి కారణమయ్యాయి. కానీ ఇప్పటి పరిస్థితుల్లో కాంగ్రెస్ అధికారంలో ఉండి కూడా ఎటువంటి అధికార దుర్వినియోగానికి పాల్పడ్డది అన్నది ఎక్కడ కనిపించలేదు. ఈ స్వేచ్ఛ వాతావరణం లో కూడా బిజెపి 8 స్థానాల్లో రెండో స్థానంలో వచ్చి కూడా ఇంకా రెండు స్థానాలను గెలుచుకొని అవకాశం ఉన్న ఓడిపోవడానికి కారణాలు నాయకులు అంతర్ మదనము లో కొట్టుమిట్టాడుతున్నారు. ఒకవైపు దురదృష్టం మరొకవైపు ఎవరికి వారే యమునా తీరే 12 స్థానాల్లో సమన్వయం లోపించడం కళ్లకు కట్టినట్టు కనిపిస్తున్నదని పరిశీలకులు అంటున్నారు.



## గుమ్మడి నారాయణ పార్థివ దేహానికి నివాళులర్పించిన గుట్టపు మచ్చేందం

నారాయణఖేడ్ ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి) సంగారెడ్డి జిల్లా కల్హేర్ మండలం ఖానాపూర్ కె గ్రామానికి చెందిన గుమ్మడి నారాయణ ఆకస్మిక మరణ వార్త తెలుసుకొని, వారి నివాసానికి చేరుకుని ప్రార్ధివ దేహానికి పూలమాల వేసి ఘనశీగ నివాళులు అర్పించిన జి ఎం ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు గుట్టపు మచ్చేందర్ అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, కష్ట సమయాల్లో అండగా ఉంటాననితెలిపారు. ఈ దుఃఖ సమయంలో కుటుంబానికి ధైర్యం చెప్పి,గుమ్మడి నారాయణ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా సాగర సంగం గౌరవ అధ్యక్షులు కృష్ణాపూర్ మాజీ ఎంపిటిసి అంజయ్య సాగర్, ఉప సర్పంచ్ జకరయ్య,గుమ్మడి సాయిలు, గుమ్మడి వెంకన్న,హన్మండ్లు, రాములు,బి ఆర్ ఎస్ పార్టీ యువ నాయకులు సందీప్,గైని సుధాకర్,తదితరులు పాల్గొన్నారు.గ్రామ ప్రజలు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై గుమ్మడి నారాయణ కి తుది వీడ్కోలు పలికారు.

## పుల్వామా ఉగ్రదాడిలో అమరవీరులకు విజేత హై స్కూల్‌లో ఘన నివాళులు




నారాయణఖేడ్ఫిబ్రవరి 14( ప్రజా జ్యోతి)ఖేడ్ పట్టణంలోని విజేత హై స్కూల్‌లో ప్రిన్సిపల్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో పుల్వామా ఉగ్రదాడిలో అమరులైన వీర జవాన్లకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు దేశభక్తి వేషధారణలతో పాల్గొని సైనికుల త్యాగాన్ని స్మరించుకున్నారు. పుష్పాంజలి ఘటించి రెండు నిమిషాల మౌనప్రార్థన నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ శ్రీనివాస్ మాట్లాడుతూ..దేశ రక్షణ కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల త్యాగం ఎప్పటికీ మరువలేనిదని అన్నారు. వారి స్ఫూర్తితో విద్యార్థులు దేశభక్తి, కర్తవ్యనిష్ఠను అలవరుచుకోవాలి అని పేర్కొన్నారు. విద్యార్థులు దేశభక్తి గీతాలు ఆలపించి, జవాన్ల ధైర్యసాహసాలను ప్రతిబింబించే కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా దేశభక్తి భావనలను మరింతగా పెంపొందించేందుకు పాఠశాల కృషి చేసిందన్నారు.

# రామాయంపేట మున్సిపాలిటీలో గెలుపొందిన కౌన్సిలర్లు

రామాయంపేట ప్రజా జ్యోతి ఫిబ్రవరి 14,,,, రామాయంపేట మున్సిపాలిటీ పోరాటంలో గెలుపొంది మున్సిపాలిటీ కౌన్సిలర్ గా కార్యాలయంలో అడుగు పెట్టబోతున్న విజేతలు బి ఆర్ఎస్ పార్టీ రెండవ వార్డ్ ఐదవ వార్డ్ పదో వార్డుల్లో విజయం సాధించగా బిజెపి ఒకే ఒక స్థానం ఎనిమిదో వార్డులో విజయం సాధించింది ఏకంగా కాంగ్రెస్ అధికార పార్టీ ఎనిమిది వార్డుల్లో విజయకేతనం ఎగరవేసి మున్సిపల్ కుర్చీని వశపరచుకుంది ఒకటో వార్డ్ గ జవాడ లావణ్య నాగరాజు (కాంగ్రెస్) రెండోవాడు కొక్కు ప్రవీణ్ కుమార్ (బి ఆర్ఎస్) మూడో వార్డు గగ్లోత్ రవి నాయక్ (కాంగ్రెస్) నాలుగో వార్డ్ బైరన్ స్వప్న కుమార్ (కాంగ్రెస్) ఐదో వార్డ్ చౌదరి చరిత (బి ఆర్ఎస్) ఆరో వార్డ్ పుట్టి సందీప్ (కాంగ్రెస్) ఏడవ వార్డు గ జవాడ నాగరాజు (కాంగ్రెస్) ఎనిమిదో వార్డు జంగంపల్లి శంకర్ గౌడ్ (బిజెపి) తొమ్మిదో వార్డు దేవుని రంజిత్ (కాంగ్రెస్ ) పదో వాడు మద్దెల







మాధవి రమేష్ (బి ఆర్ ఎస్) 11వ వార్డు శ్యామల స్వామి (కాంగ్రెస్) 12వ వార్డు



పోచమ్మల నవనీత గణేష్ (కాంగ్రెస్) గెలుపొందారు

# ప్రభుత్వ భూములు లో అక్రమ మట్టి తవ్వకాలు.

### కనుమరుగవుతున్న గుట్టలు, పట్టించుకోని సంబంధిత అధికారులు.

అల్లాదుర్గం ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి) అల్లాదుర్గం.. అల్లాదుర్గం మండలంలో అక్రమ మట్టి తవ్వకాలు ఇష్టారాజ్యంగా చేస్తుండడంతో గుట్టలు కనుమరుగవుతున్నాయి. మండల కేంద్రమైన అల్లాదుర్గంతో పాటు మండల పరిధిలోని చేవెళ్ల గుట్టపై ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇష్టానుసారంగా అక్రమంగా మట్టి తవ్వకాలు జరుపుతున్న సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శలు వస్తున్నాయి. ప్రభుత్వ నిబంధన ప్రకారం మట్టి తీయాలంటే ప్రభుత్వానికి రుసుం చెల్లించవలసి ఉంటుంది. కానీ



అక్రమార్కులు ఇదేచ్ఛగా రాత్రి పగలు మట్టి తవ్వకాలు జరుపుతూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. ఒక ట్రాక్టర్కు 800 నుండి 1500 వరకు మట్టిని విక్రయిస్తున్నారు. జెసిబిల సహాయంతో ప్రభుత్వ భూములను, గుట్టలను తవ్వుతూ వెంచర్లు ఇతర ప్రైవేట్ కార్యక్రమాలకు బేరం కుదిరించుకొని అక్రమ మట్టి తవ్వకాలు జరుగుతున్న రెవెన్యూ, పోలీస్, సంబంధిత మైనింగ్ శాఖ అధికారులు కన్నెత్తి చూడడం లేదని ఆ గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. అలాగే మండల పరిధిలోని చేవెళ్ల గ్రామ సమీపంలో ప్రభుత్వ భూములు కొందరు అక్రమార్కులు అక్రమంగా మట్టి తవ్వకాలు జరిపి సొంత వ్యాపారానికి పౌల్ట్రీ ఫార్మ్ కు వినియోగించుకుంటున్నారు. అక్రమ మట్టి, ఇసుక, రాళ్లదంద మండలంలో జరుగుతున్న మైనింగ్ అధికారులు ఏనాడు కూడా ఇలాంటి అక్రమ వ్యాపారాలపై కఠిన చర్యలు తీసుకోకపోవడం వారి పనితనానికి నిదర్శనం. మామూళ్ల మత్తులో అధికారులు పట్టించుకోవడంలేదని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఇలాంటి అనుమతులు లేకుండా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా మట్టి తవ్వకాలు జరిపే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ జయంతిని ఘనంగా జరుపుకుందాం

### బంజారా సమాజానికి సేవాలాల్ జయంతి శుభాకాంక్షలు

### వెంకటేష్ నాయక్



అల్లాదుర్గం ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి) అల్లాదుర్గం.. దేశ వ్యాప్తంగా బంజారా సమాజానికి భగవత్ స్వరూపుడుగా, అవతార పురుషుడిగా, పూజించ బడుతున్న శ్రీ శ్రీ సంత సేవాలాల్ మహారాజ్ జయంతిని ప్రతి ఒక్కరు ఘనంగా జరుపుకోవాలని మండల పరిధిలోని గొల్ల కుంట తండా గిరిజన నాయకులు వెంకటేష్ నాయక్ కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బంజారా ధర్మ పరిరక్షణ కోసం, మూఢనమ్మకాలను పారద్రోలి బంజారా సమాజాన్ని సన్మార్గంలో నడిపించిన మహనీయుడని కొనియాడారు. సేవాలాల్ ఆశయ సాధన కోసం అంకితభావంతో ప్రతి ఒక్కరు పనిచేయాలని సూచించారు. సంత్ సేవాలాల్



జయంతిని మండలంలోని అన్ని తాండాలలో భక్తి శ్రద్దలతో వైభవంగా జరుపుకోవాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరికి సేవాలాల్ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు.



## సమాఖ్య భవన నిర్మాణానికి భూమి పూజ

### సర్పంచ్ కుర్మ స్వప్న శేకులు

కౌడిపల్లి ప్రజా జ్యోతి ఫిబ్రవరి14 మహిళల అభ్యున్నతే లక్ష్యంగా ప్రభుత్వం మరియు స్థానిక యంత్రాంగం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి శనివారం రాయిలపూర్ గ్రామంలో భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ కూర్మ స్వప్నశేకులు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళా సంఘాల సభ్యులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామీణ మహిళలు ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందినప్పుడే సమాజం సుసంపన్నంగా మారుతుందని తెలిపారు. మహిళా సమాఖ్య భవనం నిర్మాణం ద్వారా స్వయం సహాయక సంఘాల సమావేశాలు, ఆర్థిక కార్యకలాపాలు మరింత బలోపేతం అవుతాయని పేర్కొన్నారు. మహిళల సాధికారత దిశగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, మహిళా సంఘాల సభ్యులు, యువత పాల్గొన్నారు

## నేడు వీరభద్ర ఆలయంలో ప్రత్యేక పూజలు

### ఆలయ పూజారి బక్కప్ప నిర్వాహకులు ఆనంద్

కొల్చారం,( ప్రజాజ్యోతి) ఫిబ్రవరి 14: మండల కేంద్ర మైన కొల్చారం గ్రామంలో పురాతన వీరభద్ర ఆలయంలో ఆదివారం మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా స్థానిక వీరభద్ర ఆలయంలో పూజారి బక్కప్ప ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తునట్టు ఆలయ నిర్వాహకులు ఆనంద్ తెలిపారు. ప్రతి సంవత్సరం లాగా ఈ సారి కూడా ఉదయం నుండి సాయంత్రం వరకు ప్రత్యేక పూజలు జరుగుతాయని తెలిపారు. సాయంత్రం పూజల అనంతరం వీరభద్ర ఆలయంలో భక్తులు ఉప వాస దీక్ష అనంతరం వీరభద్ర కమిటీ ఆధ్వర్యంలో పండ్ల పంపిణీ జరుగుతుందన్నారు. భక్తులు విచ్చేసి వీరభద్రుని దర్శించుకొని పునీతులు కావాలని కోరారు.





## ఎన్నికల సంఘం నియమాల ప్రకారం

# చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ ఎన్నిక

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ (ప్రజాజ్యోతి ) పిబ్రవరి 14: మెదక్, మున్సిపాలిటీ చైర్‌పర్సన్ / వైస్ చైర్‌పర్సన్ పరోక్ష ఎన్నికలను ఈ నెల 16 న సోమవారం సజావుగా, పారదర్శకంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ రాహుల్రాజ్ తెలిపారు. శనివారం నాడు మెదక్ మున్సిపాలిటీలో 16వ తేదీన మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ పరోక్ష ఎన్నికల ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు.తెలంగాణ మున్సిపాలిటీస్ యాక్ట్, 2019, 16 నాటి ఎన్నికల నిర్వహణ నియమాల ప్రకారం చట్టబద్ధ విధానాలను కచ్చితంగా పాటించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.సమావేశం చెల్లుబాటు కావాలంటే మొత్తం అర్హత గల సభ్యులలో కనీసం 50 శాతం మంది హాజరు తప్పనిసరిగా ఉండాలన్నారు.ప్రత్యక్షంగా ఎన్నికైన వార్డు సభ్యులకు ఉదయం 11.00 గంటలకుప్రమాణ స్వీకారం నిర్వహించాలని మధ్యాహ్నం 12.30 గంటలకు చైర్‌పర్సన్ / అనంతరం వైస్ చైర్‌పర్సన్ ఎన్నిక నిర్వహించాలన్నారు. పామ్ ఎ, ఫామ్ బి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల అభ్యర్థుల అధికార ప్రతినిధిత్వానికి సంబంధించి... పామ్ -ఎ ఎన్నికకు ముందు రోజు ఉదయం 11.00 గంటలలోగా ఆదివారం సమర్పించాలని.. పామ్- బి ఎన్నిక రోజు సోమవారం ఉదయం 10.00



గంటలలోగా సమర్పించాలన్నారు.భద్రతా ఏర్పాట్లు పోలీసు అధికారులకు కలెక్టర్ ప్రత్యేక ఆదేశాలు జారీ చేశారు.సమావేశ ప్రాంగణం వద్ద కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేయాలని బ్యారికేడింగ్ ఏర్పాటు చేయాలన్నారు.అనధికారిక వ్యక్తుల ప్రవేశం నిరోధించాలని అవసరమైతే ఎన్నికైన సభ్యులకు భద్రత కల్పించాలన్నారు పారదర్శకంగా. స్వేచ్ఛాయుతంగా. నిష్పాక్షికంగా. చట్టబద్ధంగా.. ఎన్నిక నిర్వహించేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట జడ్పీ సీఈఓ ఎల్లయ్య, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఏడుపాయల జాతరకు భారీ పోలీసు బందోబస్తు



మెదక్ (ప్రజాజ్యోతి) పిబ్రవరి 14: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించు కొని ఆదివారం 15 నుండి 17 మంగళవారం వరకు మూడు రోజుల పాటు జరుగనున్న ఏడుపాయల వనదుర్గ మాత జాతరకు వచ్చే లక్షలాది భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు తెలిపారు. జాతర ప్రాంగణం మొత్తం సీసీటీవీ కెమెరాల నిఘాలో ఉంచడంతో పాటు, భక్తుల భద్రతను దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు. భక్తులు ప్రశాంత వాతావరణంలో దర్శనం చేసుకుని వెళ్లేలా అన్ని ముందస్తు చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు.

భక్తులు అనుమానాస్పద వస్తువులను తాకవద్దని, పోలీసుల సూచించిన ప్రాంతాల్లోనే వాహనాలను పార్క్ చేయాలని సూచించారు. క్యూ లైన్లు తప్పనిసరిగా పాటించాలని, బారికేడ్లు దాటి ముందుకు రావద్దని, చిన్న పిల్లలు, వృద్ధులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 లేదా సమీప పోలీసు సిబ్బందిని సంప్రదించాలని సూచించారు. విలువైన వస్తువులను జాగ్రత్తగా ఉంచుకోవాలని, గొడవలు లేదా అవాంఛనీ య ఘటనలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మహిళల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ షీ టీమ్స్, మహిళా పోలీసు సిబ్బంది, మఫ్టీ పోలీసులను మోహరించినట్లు తెలిపారు.

రాత్రి వేళల్లో ఫుట్ పెట్రోలింగ్, మఫ్టీ పార్టీలు, క్యూఆర్‌టీ టీమ్స్ ద్వారా నిరంతర నిఘా కొనసాగుతుందని చెప్పారు. ఈ బందోబస్తులో ఒక అదనపు ఎస్పీ, 4 డీఎస్పీలు, 19 సీఐలు, 66 ఎస్ఐలు, 150 ఏఎస్ఐలు/హెడ్ కానిస్టేబుళ్లు, 220 కానిస్టేబుళ్లు, 120 మహిళా పోలీసులు, 266 హోంగార్డులు సహా సుమారు 900 మంది అధికారులు, సిబ్బంది విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

భక్తులు పోలీసులసూచనలు పాటిస్తూ సహకరించి మహాశివరాత్రి జాతరను శాంతియుతంగా నిర్వహిం చుకోవాలని జిల్లా ఎస్పీ కోరారు.